**దీనదయాళ్ అంత్యోదయ యోజన – జాతీయ గ్రామీణ జీవనోపాధి కార్యక్రమం –**

**[National Rural Livelihoods Mission (DAY-NRLM) –**

**ఆజీవిక – వడ్డీపై రాయితీ సహాయ పథకం**

**(Aajeevika - Interest Subvention Scheme)**

**ఆర్బిఐ/2017-18/80**

FIDD.GSSD.CO.BC.No.17/09.01.03/2017-18 అక్టోబర్ 18, 2017

అధ్యక్షుడు/నిర్వాహక సంచాలకులు

ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగ బ్యాంకులు

(**అనుబంధం II** లో ఇచ్చిన జాబితా ప్రకారం)

మాడమ్/డియర్ సర్,

**దీనదయాళ్ అంత్యోదయ యోజన – జాతీయ గ్రామీణ జీవనోపాధి కార్యక్రమం –**

**[National Rural Livelihoods Mission (DAY-NRLM) –**

**ఆజీవిక–వడ్డీ పై రాయితీ సహాయ పథకం- (Aajeevika-Interest Subvention Scheme)**

జాతీయ గ్రామీణ జీవనోపాధి కార్యక్రమం (National Rural Livelihoods Mission (DAY-NRLM) క్రింద వడ్డీ పై రాయితీ పథకం గురించి, మాచే ఆగస్టు 25, 2016 తేదీన జారీ చేయబడ్డ సర్క్యులర్ FIDD.GSSD.CO.BC.NO.13/09.01.03/2016-176 ను దయచేసి చూడండి.

2. 2017-18 సంవత్సరంలో జాతీయ గ్రామీణ జీవనోపాధి కార్యక్రమం (DAY-NRLM) క్రింద వడ్డీ పై రాయితీ సహాయం అందించడానికి భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖచే సవరించబడిన మార్గదర్శకాలు దీనితో జతచేయబడినవి. 21 ప్రభుత్వ రంగ బ్యాంకులు, 19 ప్రైవేట్ రంగ బ్యాంకులు (డినది జాబితా జతచేయ) ఈ మార్గదర్శకాలను పాటించవలెను. గ్రామీణ బ్యాంకులు మరియు సహకార బ్యాంకులు గురుంచిన సర్క్యులర్ నాబార్డ్ (NABARD) జారీ చేస్తుంది.

మీ విధేయులు,

(అజయ్ కుమార్ మిశ్రా)

చీఫ్ జనరల్ మేనేజర్

జతపర్చినవి: పైన సూచించిన విధముగా

**మహిళా స్వయం సహాయక బృందాలకు వడ్డీ పై రాయితీ సహాయ పథకం - 2017-18**

**I. 2017-18 సంవత్సరానికి 250 జిల్లాలలో మహిళా స్వయం సహాయక బృందాలకు ఇచ్చే రుణాలపై వడ్డీ రాయితీ సహాయ పథకం, *అనుబంధం* I ప్రకారం గా ఉంటుంది**

i. అన్ని మహిళా స్వయం సహాయక బృందాలు సంవత్సరానికి 7% వడ్డీ తో ₹ 3 లక్షల వరకు రుణాలపై వడ్డీ రాయితీకి అర్హులు. SGSY కింద మూలధన రాయితీని పొందుతున్న మహిళా స్వయం సహాయక బృందాలు ఈ పథకం కింద ప్రయోజనం పొందటానికి అర్హులు కావు.

ii. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా స్వయం సహాయక బృందాలకు బ్యాంకులు 7% వడ్డీ తో రుణాలు మంజూరు చెయ్యాలి.

iii. సాధారణంగా వసూలు చేయబడే సగటు వడ్డీ రేటుకూ, 7% కి మధ్యగల వ్యత్యాసం మేరకు, [Weighted Average Interest Charged-WAIC (ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల విభాగం 2017-2018 సంవత్సరానికి సూచించిన WAIC ఆధారంగా- ***అనుబంధం* II**)] గరిష్ఠ పరిమితి 5.5% కు లోబడి, బ్యాంకులకు ఆర్థిక సహాయం అందజేయబడుతుంది. ఈ ఆర్థిక సహాయం 7% వడ్డీకి బ్యాంకులు మహిళా స్వయం సహాయక బృందాలకు రుణాలు జారీ చేసినప్పుడు మాత్రమే లభిస్తుంది.

iv. ఇంతేగాక, సకాలంలో తిరిగి చెల్లించిన రుణాలపై, అదనంగా మరో 3% సహాయం లభిస్తుంది. ఒక స్వయం సహాయక బృందం సకాలంలో రుణం తిరిగి చెల్లించింది అనడానికి భారతీయ రిజర్వు బ్యాంకు (RBI) విధించిన ఈ క్రింది ప్రమాణాలు పాటించినదై ఉండాలి.

a. నగదు రుణాల పరిమితి (Cash Credit Limit) కొరకు:

i. అనుమతించిన రుణ పరిమితిని మించి, బకాయిలు వరుసగా 30 రోజులు దాటి ఉండరాదు.

ii. ఖాతాలో నిత్యమూ క్రెడిట్/ డెబిట్ లావాదేవీలు జరుగుతూ ఉండాలి. ఏమయినాగాని, నెలలో కనీసం ఒక్కటయినా, వినియోగదారు ప్రేరణద్వారా జరిగిన జమ ఉండి తీరాలి.

iii. వినియోగదారు ప్రేరణద్వారా జమ అయిన మొత్తం, ఆనెలలో వసూలు చేసే వడ్డీకి సరిపోయినంతగా ఉండాలి.

b. నిర్ణీతకాల రుణాల (for Term Loans) కొరకు: వడ్డీ మరియు/లేక అసలు వాయిదాలు, గడువుతేదీ పూర్తి అయిన 30 రోజుల లోపు చెల్లించబడితే, అట్టి రుణాలు సకాలంలో చెల్లించబడినట్లు పరిగణించబడతాయి.

v. సకాల చెల్లింపులపై భారతీయ రిజర్వ్ బ్యాంకు మార్గదర్శకాలు, భవిష్యత్తులో కూడా అమలులో ఉంటాయి.

సకాలంలో చెల్లింపులు జరిపిన మహిళా స్వయం సహాయక బృందాల ఖాతాలు, రిపోర్టింగ్ త్రైమాసికం పూర్తయిన తరువాత, వడ్డీపై 3% అదనపు రాయితీ సహాయానికి అర్హులౌతాయి. ఈ మొత్తాన్ని బ్యాంకులు ముందు మహిళా స్వయం సహాయక బృందాల ఖాతాల లో జమచేసి, ఆ తరువాత చెల్లింపు పొందవచ్చు.

vi. ఈ పథకం, గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా స్వయం సహాయక బృందాలకు మాత్రమే పరిమితం.

vii. ఈ పథకానికి ఆర్థిక సహాయం, జాతీయ గ్రామీణ జీవనోపాధి కార్యక్రమం (DAY-NRLM) కొరకై కేంద్రం కేటాయించిన నిధుల నుండి సమకూర్చబడుతుంది.

viii. వడ్డీ పై రాయితీ సహాయ పథకం, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ (MoRD) ఎంపికచేసిన నోడల్ బ్యాంక్ ద్వారా అమలుచేయబడుతుంది. నోడల్ బ్యాంక్, MoRD సూచించిన విధంగా అంతర్జాల 'వెబ్ ప్రోగ్రాం' ద్వారా ఈ పథకం అమలు చేస్తుంది. 2017-18 సంవత్సరానికి నోడల్ బ్యాంకుగా, కెనరా బ్యాంకును MoRD ఎంపికచేసింది.

ix. కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్స్ [Core Banking solutions, (CBS)] నిర్వహిస్తున్న అన్ని బ్యాంకులు, వడ్డీపై రాయితీ సహాయ పథకానికి అర్హులు.

x. మహిళా స్వయం సహాయక బృందాలకు 7% వడ్డీపై జారీ చేసిన రుణాలపై వడ్డీ రాయితీ సహాయం పొందడానికి, మహిళా స్వయం సహాయక బృందాల యొక్క రుణ వివరాలను బ్యాంకులు, నోడల్ బ్యాంక్ పోర్టల్‌లో వారు సూచించిన సాంకేతిక ప్రమాణాలను అనుసరించి, అప్‌లోడ్ చెయ్యాలి. 3% అదనపు సహాయం కూడా అదే పోర్టల్ ద్వారా క్లైమ్ చెయ్యాలి. ములు (WAIC లేదా రుణాల రేటు కి 7% కి మధ్యగల వ్యత్యాసం) మరియు అదనపు ములు (సకాల చెల్లింపులపై 3%), త్రైమాసిక కాల అవధుల్లో (జూన్ 30, 2017, సెప్టెంబర్ 30, 2017, డిసెంబర్ 31, 2017 మరియు మార్చ్ 31, 2018), తదుపరి నెల ఆఖరి వారంలో మ్ చెయ్యాలి.

xi. బ్యాంకులు సమర్పించిన క్లైములతోబాటు, క్లైమ్ నిజమైనది, సరైనది అని ధృవ పత్రపు అసలు, జతచేయాలి. (***అనుబంధం* III & IV**). మార్చ్ 2018 త్రైమాసపు క్లైమ్, 2017-18 ఆర్థిక సంవత్సరానికి స్టాట్యూటరీ ఆడిటర్ సర్టిఫికేట్ సమర్పించిన తరువాతే చెల్లించబడుతుంది.

xii. బ్యాంకులు, 2017-18 సం.లో చేసిన చెల్లింపులు ఆ సంవత్సరంలో క్లైమ్ చేయనట్లయితే, అటువంటి క్లైమ్‌లు అన్నీ కలిపి 'అడిషనల్ క్లైమ్' అని సూచిస్తూ, స్టాట్యూటరీ ఆడిటర్ సర్టిఫికేట్‌తోబాటు, జూన్ 30, 2018 లోగా నోడల్ బ్యాంకుకు సమర్పించాలి. మార్చ్ ౩౦, 2018 తరువాత, 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఎలాంటి వడ్డీ రాయితీ క్లైములు అనుమతించబడవు.

xiii. బ్యాంకులు చేసిన క్లైమ్‌లో ఏవేని సవరణలు ఉంటే, అవి ఆడిటర్ సర్టిఫికేట్ ఆధారంగా, తరువాతి క్లైముల నుండి సర్దుబాటు చేయబడతాయి. బ్యాంకులు, అవసరమైన సవరణలను, నోడల్ బ్యాంక్ పోర్టల్ ద్వారా మాత్రమే చేయవలెను.

**II. వడ్డీపై రాయితీ సహాయ పథకం – శ్రేణి II జిల్లాలకొరకు (పైన పేర్కొనబడిన 250 జిల్లాలు మినహాయించి)**

పైన పేర్కొనబడిన 250 జిల్లాలు మినహాయించి, ఇతర శ్రేణి II జిల్లాలలోని మహిళా స్వయం సహాయక బృందాలు కూడా DAY-NRLM క్రింద 7% వడ్డీపై రుణాలు పొందటానికి అర్హులు. ఈ సహాయం, DAY-NRLM క్రింద కేటాయించిన నిధులనుండి, రాష్ట్ర గ్రామీణ జీవనోపాధి వ్యవస్థల ద్వారా (SRLMs) అందచేయబడుతుంది. శ్రేణి II జిల్లాలలోని బ్యాంకులు SHGల నుండి, వారి రుణ నిబంధలను అనుసరించి వడ్డీ వసూలు చేస్తాయి. అయితే ఈ వడ్డీరేటుకూ, 7% మధ్యగల వ్యత్యాసం, SRLM, ద్వారా SHGల ఖాతాల్లో జమ చేయ బడుతుంది. (2017-18 ఆర్థిక సంవత్సరానికి గరిష్ఠ పరిమితి 5.5%).

తదనుసారంగా, శ్రేణి II జిల్లాలకు, వడ్డీపై రాయితీ సహాయానికి వర్తించే మార్గదర్శకాలు ఈ క్రింది విధంగా ఉంటాయి:

**(A) బ్యాంకుల పాత్ర:**

కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్ (CBS) నిర్వహిస్తున్న అన్ని బ్యాంకులు, MoRD సూచించిన నమూనాలో, నేరుగా MoRD కి (FTP లేక ఇంటర్ఫేస్ ద్వారా), SRLM లకు, వారి వారి జిల్లాల్లో SHG లకు మంజూరు చేసిన రుణాలు, బకాయిలకు సంబంధించిన అన్ని వివరాలూ తెలియచెయ్యాలి. SHGలకు, వడ్డీ పై రాయితీ సహాయం చెల్లించడానికి వీలుగా, ఈ వివరాలు నెలవారీగా సమర్పించాలి.

**(B) రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర:**

i. గ్రామీణ ప్రాంతాలకు చెందిన అన్ని మహిళా స్వయం సహాయక బృందాలు (మహిళా SHGs), DAY-NRLM క్రింద, స్వయం సహాయక బృందాలు (SHGs) గా

పరిగణించబడతాయి. రుణాలు సకాలంలో చెల్లిస్తే, ₹ 3 లక్షలవరకు రుణం 7% వడ్డీకే మరియు వడ్డీ పై రాయితీ సహాయం పొందడానికి అర్హులౌతాయి.

ii. ఈ పథకం రాష్ట్ర గ్రామీణ జీవనోపాధి వ్యవస్థలద్వారా (SRLMs) ద్వారా నిర్వహించబడుతుంది. అర్హులైన SHGలకు, బ్యాంకులనుండి పొందిన రుణంపై చెల్లించవలసిన వడ్డీపై రాయితీ సహాయం అందించబడుతుంది. దీనికై నిధులు, కేంద్ర ప్రభుత్వం నిర్ణయానుసారం, కేంద్రంచేసిన కేటాయింపుల నుండి, రాష్ట్ర ప్రభుత్వం తమ వాటాగా ఇచ్చిన నిధులనుండి సమకూర్చబడతాయి.

iii. బ్యాంకులు వసూలుచేసిన వడ్డీకి, 7% కి మధ్యగల వ్యత్యాసాన్ని (2017-18 లో, గరిష్ఠంగా 5.5%) SRLMs నేరుగా నెల/త్రైమాసిక వ్యవధుల్లో, SHGలకు రాయితీగా చెల్లిస్తాయి. సకాలంలో రుణం తిరిగి చెల్లించిన SHGల ఖాతాలకు ఈ సొమ్ము SRLMs చే, ఇ-ట్రాన్స్ఫర్ (e-transfer) ద్వారా జమచేయబడుతుంది. రుణ ఖాతా ఇప్పటికే మూసివేయబడితే లేదా రుణ ఖాతాకు ఇ-ట్రాన్స్ఫర్ ఏ కారణం చేతైనా విజయవంతం కానట్లయితే, రాయితీ మొత్తాన్ని ఆ SHG యొక్క సంబంధిత పొదుపు ఖాతాకు బదిలీ చేయవచ్చు.

iv. సకాలంలో రుణం తిరిగి చెల్లించింది అనడానికి భారతీయ రిజర్వ్ బ్యాంకు (RBI) విధించిన ఈ క్రింది ప్రమాణాలు నెరవేర్చి ఉండాలి:

a. నగదు రుణాల పరిమితి (Cash Credit Limit) కొరకు:

i. అనుమతించిన రుణ పరిమితిని మించి, బకాయిలు వరుసగా 30 రోజులు దాటి ఉండరాదు.
ii. ఖాతాలో నిత్యమూ క్రెడిట్/ డెబిట్ లావాదేవీలు జరుగుతూ ఉండాలి. ఏమయినాగాని, నెలలో కనీసం ఒక్కటయినా, వినియోగదారు ప్రేరణద్వారా జరిగిన జమ ఉండితీరాలి.
iii. వినియోగదారు ప్రేరణద్వారా జమ అయిన మొత్తం, ఆనెలలో వసూలు చేసే వడ్డీకి సరిపోయినంతగా ఉండాలి.

b. నిర్ణీతకాల రుణాల (for Term Loans) కొరకు: వడ్డీ మరియు/లేక అసలు వాయిదాలు, గడువుతేదీ పూర్తి అయిన 30 రోజుల లోపు చెల్లించబడితే, అట్టి రుణాలు సకాలంలో చెల్లించబడినట్లు పరిగణించబడతాయి. ఇకపైకూడా, సకాల చెల్లింపులపై భారతీయ రిజర్వు బ్యాంకు మార్గదర్శకాలు అమలులో ఉంటాయి.

v. ఎస్ జి ఎస్వై (SGSY) కింద ఉన్న మూలధన రాయితీని తమ ప్రస్తుత రుణాలలో పొందిన మహిళా స్వయం సహాయక బృందాలు, ఈ పథకం కింద తమ సబ్సిస్టెంట్ రుణాల కోసం వడ్డీ రాయితీ ప్రయోజనానికి అర్హత పొందవు.

vi. వడ్డీ పై రాయితీ కి సంబంధించి, అర్హత కలిగిన స్వయం సహాయక బృందాల రుణ ఖాతాలకు బదిలీ చేయబడిన వివరాల తో కూడిన త్రైమాసిక వినియోగ ధ్రువీకరణ పత్రం, SRLMs లు సమర్పించాలి.

**III.** గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ (MoRD), రాష్ట్ర ప్రభుత్వా సంప్రదింపుల ద్వారా వడ్డీ పై రాయితీ సహాయానికి ప్రత్యేకమైన పథకాలున్న రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాలను, కేంద్ర పథకంతో సమన్వయించవలసి ఉంటుంది.

*అనుబంధం* **I**

**సకాలంలో చెల్లింపు విధానంలో, 7% తో వడ్డీ పై రాయితీ సహాయ పధకం క్రింద రుణం మరియు అదనపు 3% వడ్డీ పై రాయితీ కి అర్హత కలిగిన 250 జిల్లాల జాబితా**

| క్రమ సంఖ్య | రాష్ట్రం | క్రమ సంఖ్య | జిల్లా పేరు |
|---|---|---|---|
| 1 | ఆంధ్ర ప్రదేశ్ | 1 | గుంటూరు |
| | | 2 | క్రిష్ణా |
| | | 3 | శ్రీకాకుళం |
| | | 4 | తూర్పు గోదావరి |
| | | 5 | విజయనగరం |
| | | 6 | విశాఖపట్నం |
| 2 | అరుణాచల్ ప్రదేశ్ | 1 | తూర్పు సియాంగ్ |
| | | 2 | తూర్పు కామెంగ్ |
| | | 3 | పపుంపరే |
| | | 4 | లోహిత్ |
| 3 | అస్సాం | 1 | చిరాంగ్ |
| | | 2 | కర్బి ఆంగ్లాంగ్ |
| | | 3 | సోనిత్పూర్ |
| | | 4 | తిన్సుకియా |
| | | 5 | హైలాకండి |
| | | 6 | ధేమేజి |
| | | 7 | జోర్హాట్ |
| | | 8 | నాగావ్ |

| | | | |
|---|---|---|---|
| 4 | బీహార్ | 1 | సహర్సా |
| | | 2 | సుపాల్ |
| | | 3 | మాధేపురా |
| | | 4 | నలంద |
| | | 5 | ఖగ్రియా |
| | | 6 | తూర్పు చంపారన్ (మోతిహరి) |
| | | 7 | అర్వాల్ |
| | | 8 | ఔరంగాబాద్ |
| | | 9 | గయ |
| | | 10 | జముయ్ |
| | | 11 | జహానాబాద్ |
| | | 12 | కైమూర్ |
| | | 13 | ముంగేర్ |
| | | 14 | నవాడా |
| | | 15 | రోహతస్ |
| | | 16 | పశ్చిమ చంపారన్ |
| | | 17 | సీతామారి |
| 5 | చత్తీస్గఢ్ | 1 | బలరాంపూర్ |
| | | 2 | సూరజ్ పూర్ |
| | | 3 | సుక్మా |
| | | 4 | కొండాగాం |
| | | 5 | గరియాబంద్ |
| | | 6 | బలోద బజార్ |
| | | 7 | ధంతరి |

| | | | |
|---|---|---|---|
| | | 8 | రాయగఢ్ |
| | | 9 | బస్తర్ |
| | | 10 | బీజాపూర్ |
| | | 11 | దంతెవాడ |
| | | 12 | జష్ పూర్ |
| | | 13 | కాంకేర్ |
| | | 14 | కవర్ధ |
| | | 15 | కోరియా |
| | | 16 | నారాయణపూర్ |
| | | 17 | రాజ్ నంద్ గావ్ |
| | | 18 | సర్గుజా |
| 6 | గుజరాత్ | 1 | చోటాదేపుర్ |
| | | 2 | మహిసాగర్ |
| | | 3 | మెహసానా |
| | | 4 | జునాగఢ్ |
| | | 5 | వడోదర |
| | | 6 | బనస్కంథ |
| | | 7 | పంచమహల్ |
| 7 | ఝార్ఖండ్ | 1 | పక్కూర్ |
| | | 2 | దుంకా |
| | | 3 | గోడ్డ |
| | | 4 | బొకారో |
| | | 5 | ఛాత్ర |
| | | 6 | గరహ్వా |

| | | | |
|---|---|---|---|
| | | 7 | గిరిధ్ |
| | | 8 | గుమ్లా |
| | | 9 | హజారీబాగ్ |
| | | 10 | ఖుంతి |
| | | 11 | కోడర్మా |
| | | 12 | లతేహార్ (N) |
| | | 13 | లోహార్దాగ |
| | | 14 | పశ్చిమసింఘుభమ్ |
| | | 15 | పాలము |
| | | 16 | పూర్బిసింఘుభమ్ |
| | | 17 | రాంఘుర్ |
| | | 18 | రాంచి (రూరల్) |
| | | 19 | సరైకేల (N) |
| | | 20 | సిందేగా (N) |
| 8 | కర్ణాటక | 1 | బీజాపూర్ |
| | | 2 | చామరాజనగర్ |
| | | 3 | చిత్రదుర్గ |
| | | 4 | గుల్బర్గా |
| | | 5 | మైసూర్ |
| | | 6 | తుంకూర్ |
| | | 7 | గడగ్ |
| | | 8 | కొప్పల్ |
| 9 | మధ్యప్రదేశ్ | 1 | సాగర్ |
| | | 2 | దమోహ్ |

| | | | |
|---|---|---|---|
| | | 3 | తికంగర్ |
| | | 4 | పన్నా |
| | | 5 | చాహతాపూర్ |
| | | 6 | ఝబువా |
| | | 7 | ధర్ |
| | | 8 | అన్నుపూర్ |
| | | 9 | బాలఘాట్ |
| | | 10 | దిండోరి |
| | | 11 | మండల |
| | | 12 | సియోనీ |
| | | 13 | షాదోల్ |
| | | 14 | సిద్ధి |
| | | 15 | ఉమారియా |
| | | 16 | ఛింద్వారా |
| | | 17 | సింగ్రౌలి |
| | | 18 | బద్వాని |
| | | 19 | శేవపూర్ |
| | | 20 | అలిరాజపూర్ |
| 10 | మహారాష్ట్ర | 1 | షోలాపూర్ |
| | | 2 | రత్నగిరి |
| | | 3 | థానే |
| | | 4 | వార్ధా |
| | | 5 | బీడ్ |
| | | 6 | సింధుదుర్గ్ |

| | | | |
|---|---|---|---|
| | | 7 | చంద్రాపూర్ |
| | | 8 | గడ్చిరోలి |
| | | 9 | గోండియా |
| | | 10 | జాల్నా |
| | | 11 | ఉస్మానాబాద్ |
| | | 12 | నందుర్బార్ |
| | | 13 | యవత్మల్ |
| 11 | ఒడిశా | 1 | అంగుల్ |
| | | 2 | భద్రక్ |
| | | 3 | బాలాసోర్ |
| | | 4 | కటక్ |
| | | 5 | బాలంగీర్ |
| | | 6 | దేవగఢ్ |
| | | 7 | గజపతి |
| | | 8 | గంజాం |
| | | 9 | జైపూర్ |
| | | 10 | కలహండి |
| | | 11 | కాంధమల్ |
| | | 12 | కెందుర్ఝూర్ |
| | | 13 | కోరాపుట్ |
| | | 14 | మల్కాన్గిరి |
| | | 15 | మయూర్ భంజ్ |
| | | 16 | నాబరంగపూర్ |
| | | 17 | నాయగఢ్ |

| | | | |
|---|---|---|---|
| | | 18 | నౌపాడ |
| | | 19 | రాయగడ |
| | | 20 | సంభల్ పూర్ |
| | | 21 | సోనాపూర్ |
| | | 22 | సుందర్గఢ్ |
| 12 | రాజస్థాన్ | 1 | దుంగార్పూర్ |
| | | 2 | బనశ్వర |
| | | 3 | ధోల్పూర్ |
| | | 4 | ఝులవార్ |
| | | 5 | బరన్ |
| | | 6 | అజ్మీర్ |
| | | 7 | అల్వార్ |
| | | 8 | దౌసా |
| | | 9 | ఉదయపూర్ |
| 13 | తమిళనాడు | 1 | కడలూరు |
| | | 2 | నాగపట్టణం |
| | | 3 | తంజావూరు |
| | | 4 | ట్రిచి |
| | | 5 | దిండిగల్ |
| | | 6 | విళుపురం |
| | | 7 | వెల్లూర్ |
| | | 8 | తిరువణ్ణామలై |
| | | 9 | ధర్మపురి |

| | | | |
|---|---|---|---|
| 14 | ఉత్తరప్రదేశ్ | 1 | ఆగ్రా |
| | | 2 | అలీగఢ్ |
| | | 3 | అరైయా |
| | | 4 | బస్తి |
| | | 5 | బిజ్నోర్ |
| | | 6 | లఖింపూర్ ఖేరి |
| | | 7 | ఉన్నావో |
| | | 8 | వారణాసి |
| | | 9 | బారాబంకి |
| | | 10 | గోరఖ్ పూర్ |
| | | 11 | లక్నో |
| | | 12 | చాందౌలీ |
| | | 13 | మీరజాపుర్ |
| | | 14 | సోనభద్ర |
| | | 15 | బదౌన్ |
| | | 16 | హర్దోయ్ |
| | | 17 | ఇటావా |
| | | 18 | అజాంగఢ్ |
| | | 19 | అల్హాబాద్ |
| | | 20 | అంబెడ్కర్ నగర్ |
| | | 21 | బరైచ్ |
| | | 22 | ఖేరియా |
| | | 23 | జలావుం |
| | | 24 | హమీర్ పూర్ |

| | | | |
|---|---|---|---|
| | | 25 | బందా |
| 15 | పశ్చిమ బెంగాల్ | 1 | అలీపూర్ద్వార్ |
| | | 2 | పూర్బ మేదినిపూర్ |
| | | 3 | సౌత్ 24 పరగణాస్ |
| | | 4 | బంకురా |
| | | 5 | మేదినిపూర్ వెస్ట్ |
| | | 6 | కూచిబెహార్ |
| | | 7 | భిర్భుమ్ |
| | | 8 | పురులియా |
| 16 | తెలంగాణ | 1 | మహబూబ్ నగర్ |
| | | 2 | ఆదిలాబాద్ |
| | | 3 | వరంగల్ |
| | | 4 | ఖమ్మం |
| | | 5 | కరీంనగర్ |
| 17 | కేరళ | 1 | ఇడుకి |
| | | 2 | వాయనాడు |
| | | 3 | పాలక్కాడ్ |
| | | 4 | మల్లపురం |
| 18 | హర్యానా | 1 | మహేంద్రగఢ్ |
| | | 2 | కర్నాల్ |
| | | 3 | జింద్ |
| | | 4 | మేవత్ |
| | | 5 | భివాని |
| | | 6 | ఝజ్జర్ |

| | | | |
|---|---|---|---|
| 19 | హిమాచల్ ప్రదేశ్ | 1 | కాంగ్ర |
| | | 2 | ఉనా |
| | | 3 | సిమ్లా |
| | | 4 | మండి |
| 20 | జమ్మూ& కాశ్మీర్ | 1 | కుప్వారా |
| | | 2 | పూంచ్ |
| | | 3 | కిష్త్వార్ |
| | | 4 | గందేర్బల్ |
| | | 5 | బుద్గామ్ |
| | | 6 | ఉధంపూర్ |
| 21 | పంజాబ్ | 1 | పాటియాలా |
| | | 2 | సంగ్రూర్ |
| | | 3 | భటిండా |
| | | 4 | తరన్ తరన్ |
| | | 5 | గురుదాస్ పూర్ |
| | | 6 | ఫిరోజ్ పూర్ |
| 22 | ఉత్తరాఖండ్ | 1 | పితోర్గర్హ్ |
| | | 2 | పౌఫ్రి గర్వాల్ |
| | | 3 | ఛమోలీ |
| | | 4 | బాగేశ్వర్ |
| 23 | మణిపూర్ | 1 | చందేల్ |
| | | 2 | ఇంఫాల్ ఈస్ట్ |
| 24 | మేఘాలయ | 1 | వెస్ట్ గారో హిల్స్ |
| | | 2 | సౌత్ వెస్ట్ ఖాసి హిల్స్ |

| | | | |
|---|---|---|---|
| | | 3 | వెస్ట్  ఖాసి హిల్ |
| 25 | మిజోరాం | 1<br>2<br>3 | సెర్చిప్<br>ఐజవాల్<br>లుంగ్లెయ్ |
| 26 | నాగాలాండ్ | 1<br>2<br>3<br>4<br>5 | కీఫెరీ<br>లాంగ్లెంగ్<br>పెరెన్<br>టూఇన్సాన్గ్<br>మోన్ |
| 27 | త్రిపుర | 1<br>2<br>3 | ధలై<br>వెస్ట్ త్రిపుర<br>నార్త్ త్రిపుర |
| 28 | పుదుచ్చేరి | 1 | పుదుచ్చేరి |
| 29 | అండమాన్ & నికోబర్ ద్వీపులు | 1 | నార్త్ & మిడిల్ అండమాన్ జిల్లా |
| 30 | సిక్కిం | 1<br>2 | సౌత్ సిక్కిం<br>ఈస్ట్ సిక్కిం |
| 31 | గోవా | 1 | నార్త్ గోవా |

అనుబంధం II

## 2017-18 సంవత్సరంలో బ్యాంకులు విధించిన సగటు వడ్డీ ధర (WAIC)

| క్రమ సంఖ్య | బ్యాంకు పేరు | విధించిన సగటు వడ్డీ | 7% పైన ఇచ్చిన వడ్డీ పై రాయితీ, గరిష్టంగా 5.5% |
|---|---|---|---|
| | ప్రభుత్వ రంగ బ్యాంకులు | | |
| 1 | అల్హాబాద్ బ్యాంకు | 9.25 | 2.25 |
| 2 | ఆంధ్రా బ్యాంకు | 12.50 | 5.50 |
| 3 | బ్యాంక్ అఫ్ బరోడా | 9.10 | 2.10 |
| 4 | బ్యాంక్ అఫ్ ఇండియా | 8.80 | 1.80 |
| 5 | బ్యాంక్ అఫ్ మహారాష్ట్ర | 10.50 | 3.50 |
| 6 | కెనరా బ్యాంకు | 10.15 | 3.15 |
| 7 | సెంట్రల్ బ్యాంక్ అఫ్ ఇండియా | 9.50 | 2.50 |
| 8 | కార్పొరేషన్ బ్యాంకు | 10.85 | 3.85 |
| 9 | దేనా బ్యాంకు | 10.12 | 3.12 |
| 10 | ఇండియన్ బ్యాంకు | 11.83 | 4.83 |
| 11 | ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు | 11.46 | 4.46 |
| 12 | ఓరియంటల్ బ్యాంక్ అఫ్ కామర్స్ | 10.10 | 3.10 |
| 13 | పంజాబ్ నేషనల్ బ్యాంకు | 10.76 | 3.76 |
| 14 | పంజాబ్ & సింధ్ బ్యాంకు | 10.71 | 3.71 |
| 15 | స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా | 11.50 | 4.50 |
| 16 | సిండికేట్ బ్యాంకు | 10.25 | 3.25 |
| 17 | యూకో బ్యాంకు | 11.34 | 4.34 |
| 18 | యూనియన్ బ్యాంకు | 9.10 | 2.10 |
| 19 | యునైటెడ్ బ్యాంక్ అఫ్ ఇండియా | 10.63 | 3.63 |

| | | | |
|---|---|---|---|
| 20 | విజయా బ్యాంకు | 11.45 | 4.45 |
| 21 | ఐడీబీఐ | 11.55 | 4.55 |
| | **ప్రైవేట్ రంగ బ్యాంకులు** | | |
| 1 | ది కరూర్ వైశ్య బ్యాంక్ | 12.07 | 5.07 |
| 2 | కోటక్ మహీంద్రా బ్యాంక్ | NA* | NA* |
| 3 | ధనలక్ష్మి బ్యాంక్ | 12.50 | 5.50 |
| 4 | తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ | 12.50 | 5.50 |
| 5 | ఎస్ బ్యాంక్ | NA* | NA* |
| 6 | ఇండస్ ఇండ్ బ్యాంక్ | NA* | NA* |
| 7 | ఆక్సిస్ బ్యాంక్ | 12.48 | 5.48 |
| 8 | హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ | 15.25 | 5.50 |
| 9 | ఐ సి ఐ సి ఐ బ్యాంక్ | 14.48 | 5.50 |
| 10 | లక్ష్మి విలాస్ బ్యాంక్ | 11.05 | 4.05 |
| 11 | జమ్మూ & కాశ్మీర్ బ్యాంక్ | 12.50 | 5.50 |
| 12 | సిటీ యూనియన్ బ్యాంక్ | 11.50 | 4.50 |
| 13 | కర్ణాటక బ్యాంక్ | 11.50 | 4.50 |
| 14 | డి సి బి బ్యాంక్ | 26.00 | 5.50 |
| 15 | ఆర్ బి ఎల్ బ్యాంక్ | 18.00 | 5.50 |
| 16 | బంధన్ బ్యాంక్ | NA* | NA* |
| 17 | ఐ డి ఎఫ్ సి బ్యాంక్ | NA* | NA* |
| 18 | కాపిటల్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ | NA* | NA* |
| 19 | సౌత్ ఇండియన్ బ్యాంక్ | 12.35 | 5.35 |

NA*-WSHG లకు రుణాలు మంజూరు చేయని బ్యాంకులు

*అనుబంధం* **III**

**2017-18 సంవత్సరానికి మహిళా స్వయం సహాయక బృందాలకు**

**7% వడ్డీ తో ₹ 3 లక్షల వరకు ఇచ్చిన రుణాలపై వడ్డీ రాయితీ క్లెయిమ్**

**బ్యాంకు పేరు:**

**₹ 3 లక్షల వరకు జారీ చేసిన/బకాయి ఉన్న రుణాలపై నివేదిక : ----------- నుండి ------------ వరకు**

| ------- నుండి ------- వరకు తెరిచిన క్రొత్త రుణ ఖాతాలు | | ------- వరకు ఉన్న బకాయిలు (మునపటి వ్యవధి చివరకు) | | ------- వరకు ఉన్న మొత్తం బకాయిలు | | వడ్డీపై రాయితీ అమౌంట్ |
|---|---|---|---|---|---|---|
| ఖాతాల సంఖ్య | అమౌంట్ | ఖాతాల సంఖ్య | అమౌంట్ | ఖాతాల సంఖ్య | అమౌంట్ | అమౌంట్ |
| | | | | | | |

మహిళా స్వయం సహాయక బృందాలకు ₹ 3 లక్షల వరకు జారీ చేసిన/బకాయి ఉన్న రుణాలపై 7% వడ్డీ 2017-18 సంవత్సరం లో వసూలు చేయబడింది అని మేము ధృవీకరిస్తున్నాము. పైన క్లెయిమ్ చేసిన మొత్తం మరియు ఖాతాలు, కేటగిరీ I జిల్లాలకి చెందినవి మరియు భారతీయ రిజర్వు బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం వడ్డీపై రాయితీ కోసం అర్హత ఉన్న ఖాతాలు అని ధృవీకరిస్తున్నాము. ఇంకా బ్యాంకు శాఖల నుండి సాధారణ క్లైములు, అతిరిక్త వడ్డీపై రాయితీ క్లైములలో నకలు మరియు కనీస మానవ జోక్యం లేదని కూడా ధృవీకరిస్తున్నాము.

**తేదీ: ------------** **అధీకృత అధికారి**

(మొత్తం సంవత్సరానికి ఏకీకృతం చేయబడిన ఈ క్లెయిమ్ ఫార్మాట్, స్టాట్యూటరీ ఆడిటర్లచే ధృవీకరించి, మార్చి 31, 2018 త్రైమాసికానికి, తదుపరి ఆర్థిక సంవత్సరం జూన్ 30,2018 లోపల సమర్పించాల్సి ఉంటుంది)

*అనుబంధం* **IV**

**₹ 3 లక్షల వరకు జారీ చేసిన రుణాల సకాల చెల్లింపు పై అదనపు 3% వడ్డీపై రాయితీ సహాయం కొరకు క్లెయిమ్-2017-18**

**బ్యాంకు పేరు:**

**₹ 3 లక్షల వరకు జారీ చేసిన/బకాయి ఉన్న రుణాలపై నివేదిక : ----------- నుండి ------------ వరకు**

| ------ నుండి ------ వరకు తెరిచిన క్రొత్త ఖాతాలు | | ------- వరకు ఉన్న బకాయిలు (మునపటి వ్యవధి చివరకు) | | ------- వరకు ఉన్న మొత్తం బకాయిలు | | సాధారణ/ అర్హత కలిగిన మహిళా SHGs | | వడ్డీపై రాయితీ అమౌంట్ |
|---|---|---|---|---|---|---|---|---|
| ఖాతాల సంఖ్య | అమౌంట్ | ఖాతాల సంఖ్య | అమౌంట్ | ఖాతాల సంఖ్య | అమౌంట్ | ఖాతాల సంఖ్య | అమౌంట్ | అమౌంట్ |
| | | | | | | | | |

మహిళా స్వయం సహాయక బృందాలకు ఇచ్చిన రుణాలు సకాలంలో చెల్లించ బడ్డాయని మరియు అదనపు 3% వడ్డీ రాయితీ, కేవలం 4% నికర వడ్డీ మాత్రమే విధించబడటం వల్ల, వారి ఖాతాలకు జమ చేయబడ్డాయని ధృవీకరిస్తున్నాము. బ్రాంచ్ స్థాయి నుండి సాధారణ క్లెయిమ్ లేదా అదనపు వడ్డీపై రాయితీ క్లెయిమ్ సమర్పించేటప్పుడు నకలు మరియు కనీస మానవ జోక్యం లేదని కూడా మేము ధృవీకరిస్తున్నాము.

**తేదీ: ------------** **అధీకృత అధికారి**

(మొత్తం సంవత్సరానికి ఏకీకృతం చేయబడిన ఈ క్లెయిమ్ ఫార్మాట్, చట్టబద్ధమైన ఆడిటర్లచే ధృవీకరించి, మార్చి 31, 2018 త్రైమాసికానికి, తదుపరి ఆర్థిక సంవత్సరం జూన్ 30,2018 లోపల సమర్పించాల్సి ఉంటుంది)